# వయోవిభాగం : 6-7

## పోటీ విభాగం 2 - శతక పద్యాలు (వేమన / సుమతి)

### వేమన శతక పద్యాలు

1. ఉప్పు కప్పురంబు నొక్క పోలికనుండు
చూడచూడ రుచుల జాడ వేరు
పురుషులందు పుణ్యపురుషులు వేరయా
విశ్వదాభిరామ వినురవేమ

2. అల్పబుద్ధివాని కధికారమిచ్చిన
దొడ్డవారినెల్ల తొలుగగొట్టు
చెప్పు తినెడి కుక్క చెఱకు తీపెరుగునా
విశ్వదాభిరామ వినురవేమ

3. తప్పులెన్ను వారు తండోపతండంబు
ఉర్విజనుల కెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ

4. తనకు గల్గు పెక్కు తప్పులు నుండగా
ఓగు నేరములెంచు నొరులఁ గాంచి
చక్కిలంబు గాంచి జంతిక నగినట్లు
విశ్వదాభిరామ వినురవేమ

5. నీళ్ళ లోని మొసలి నిగిడి యేనుగు బట్టు
బయట కుక్క చేత భంగపడును
స్థానబలిమి కాని తన బలిమి కాదయా
విశ్వదాభిరామ వినురవేమ

6. విద్యలేనివాడు విద్వాంసు చేరువ
నుండగానె పండితుండు గాదు
కొలని హంసలకడ కొక్కెరలున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ

7. ఆత్మ శుద్ధిలేని ఆచారమదియేల
భాండ శుద్ధిలేని పాకమేల
చిత్తశుద్ధి లేని శివపూజలేలరా
విశ్వదాభిరామ వినురవేమ

8. నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా యొక్కటి

విశ్వదాభిరామ వినురవేమ

9. రాముడొకడు పుట్టి రవికులమీడేర్చె
కురుపతి జనియించి కులము జెఱచె
ఇలను బుణ్య పాప మీలాగు కాదొకో
విశ్వదాభిరామ వినురవేమ

10. తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టవా? గిట్టవా?
విశ్వదాభిరామ వినురవేమ

## సుమతీ శతక పద్యాలు

1. ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయు వాడు నేర్పరి సుమతీ!

2. కూరిమిగల దినములలో
నేరము లెన్నడును గలుగనేరవు; మఱి యా
కూరిమి విరసం బైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

3. అక్కఱకు రాని చుట్టము;
మ్రొక్కిన వరమీని వేల్పు మోహరము న దా
నెక్కిన బాఱని గుఱ్ఱము
గ్రక్కున విడువంగవలయు గదరా సుమతీ!

4. ఇచ్చునదె విద్య; రణమున
జొచ్చునదే మగతనంబు; సుక వీశ్వరుల
మెచ్చునది నేర్పు; వాదుకు
వచ్చునదే కీడుసుమ్ము వసుధను సుమతీ!

5. సిరితా వచ్చిన వచ్చును
సరళమ్ముగ నారికేళ సలిలము భంగిన్,
సిరి దా బోయిన బోవును,
కరి మ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!

6. ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కామాటలాడి యన్యుల మనముల్

*నొప్పింపక తా నొవ్వక,*
*తప్పించుక తిరుగువాడు ధన్యుడు సుమతీ!*

7. *వినదగు నెవ్వరు సెప్పిన;*
*వినినంతనె వేగపడగ వివరింప దగున్,*
*గని కల్ల నిజము దెలిసిన*
*మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ:*

8. *ఏఱకుమీ కసుగాయలు*
*దూఱకుమీ బంధుజనుల దోషము సుమ్మీ!*
*పాఱకుమీ రణమందున;*
*మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!*

9. *కొఱగాని కొడుకు పుట్టిన(*
*గొఱగామియె కాదు; తండ్రి గుణముల జెఱచు*
*జెఱకుతుద వెన్ను పుట్టిన*
*జెఱకున దీపెల్ల జెఱచు సిద్ధము సుమతీ;*

10. *తలనుండు విషము ఫణికిని*
*వెలయంగా దోకనుండు వృశ్చికమునకున్,*
*దలతోక యనక యుండును*
*ఖలునకు నిలువెల్ల విషము గదరా! సుమతీ!*

11. *కమలములు నీట బాసిన*
*గమలాప్తుని రశ్మి సోకి కమలిన భంగిన్*
*దమతమ నెలవులు దప్పిన!*
*దమమిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!*